దిన పత్రిక తొలి సమయం



## తెలంగాణ ఆర్చరీ క్రీడాకారుల జాతీయ స్థాయి ఎంపిక





**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మార్చ్ 13:**
తెలంగాణ రాష్ట్రానికి చెందిన క్రింది ఆర్చరీ క్రీడాకారులు జాతీయ స్థాయి ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ 2026 కు ఎంపిక కావడం రాష్ట్రానికి గర్వకారణం.అని ఖమ్మం అర్చరీ అసోసియేషన్ అధ్యక్షులు సాదుల సారంగ ప్రధాన కార్యదర్శి పుట్ట శంకరయ్య సంయుక్తముగా ఓ ప్రెస్ నోట్ ద్వారా తెలియజేశారు వారి వివరాల ప్రకారం ఎంపికైన క్రీడాకారులు:1 బి సంజనా శ్రీ ఉమెన్ రికర్వ్ ఇండివిసువల్ 2 అనిత దొర కొమరం – మెన్ రికవర్ టీం 3 ఇరుప ఆనంద్ మెన్ రికర్వ్ టీం 4 కళ్యాణ్ లక్ష్మణ్ మెన్ రికర్వ్ టీం ఈ క్రీడాకారులు తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహిస్తూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు. వీరు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు కావడం జిల్లా క్రీడా వర్గాలకు మరింత గర్వకారణం.ఈ సందర్భంగా క్రీడాకారులకు, కోచ్‌లకు మరియు వారికి సహకరించిన అందరికీ అభినందనలు తెలియజేస్తూ, జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


## స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచిన మిత్రులు



**తొలి సమయం శ్రీరంగాపురం మార్చి 13**
తోటి స్నేహితురాలు ఇటీవల పాము కాటుకు గురై మరణించడంతో ఆమెతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు ఆర్థిక సహాయాన్ని అందించి, వారి కుటుంబానికి అండగా నిలిచారు. తమకు తోచినంత సహాయాన్ని అందించి ఇంకా మానవత్వం ఉందని ఆ స్నేహితులు నిరూపించారు. వివరాలలోకి వెలితే .. వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండల కేంద్రానికి చెందిన రేపల్లె పుష్పలత (34) గత వారం పాము కాటుకు గురై మరణించింది. భర్త రాజేందర్ తో పాటు ఇద్దరు కూతుర్లు ధరణి (2), (5నెలలు చిన్నారి) ఉన్నారు. ఆమె కుటుంబం ఆర్థికంగా చితికి పోవడంతో ఆపదలో ఉందని తెలుసుకొని ఆమెతో అదే గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006-07 టెన్త్ బ్యాచ్ చదువుకున్న తోటి మిత్రులు మానవతా దృక్పథంతో సహాయం అందించి ఆదుకోవాలని సంకల్పించి సుమారు రూ.30,000 డబ్బులు జమ చేసిన అట్టి సొమ్మును పుష్పలత ఇద్దరి కూతుర్ల పేరిట బ్యాంకులో ఫిక్స్() డిపాజిట్ చెయ్యాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. సహాయం అందించిన స్నేహితులందరిని గ్రామస్తులు పలువురు అభినందించారు.

## తొలి తెలుగు మహిళ కవయిత్రి మొల్లమాంబ జయంతి

**- చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే మెఘారెడ్డి**





**తొలి సమయం, వనపర్తి మార్చ్ 13**
మొల్లమాంబ విగ్రహం స్థలం ఏర్పాటుకు. పట్టణ కుమ్మరి కులపెద్దల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత విగ్రహ స్థలానికి సానుకూలంగా స్పందించిన శాసన సభ్యులు ఎమ్మెల్యే మెఘారెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, కౌన్సిలర్లకు పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘన సన్మానం. వనపర్తి జిల్లా కేంద్రంలో కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ హాల్ నందు శుక్రవారం రోజు తొలి తెలుగు మహిళా కవయిత్రి మొల్లమాంబ జయంతి పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.మొల్లమాంబ జయంతి సందర్భంగా వనపర్తి శాసన సభ్యులు పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. మొల్ల జయంతి పురస్కరించుకొని ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ,కవయిత్రి మహిళా మనురాలైన మొల్ల రామాయణం సంస్కృత కావ్యాన్ని సరళంగా తెలుగులో అద్భుతంగా రచించిన తొలి తెలుగు కవియిత్రి మొల్లమాంబ అని అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. మొల్ల ఆశయాలని ప్రతి ఒక్కరూ ఆచరణలో పాటించి ముందుకు కొనసాగించాలన్నారు.కుమ్మరులు అన్ని రంగాలలో ప్రాముఖ్యత వహిస్తున్నారు.వనపర్తి పట్టణంలో మొల్లమాంబ విగ్రహం ఏర్పాటుకోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే మేఘా రెడ్డికి వనపర్తి కుమ్మరి శాలివాహన సంఘం పెద్దల తరపున పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి వెంకటేష్ వినతి పత్రం అందజేశారు.మొల్లమాంబ విగ్రహం స్థలం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి. విగ్రహ ఏర్పాటు స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అడగంగానే సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి వనపర్తి పట్టణ కుమ్మరి శాలివాన సంఘం పెద్దలు యువకులు మహిళలు ఎమ్మెల్యేకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు మెంబర్లు,కౌన్సిలర్లను పట్టణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంఘం పట్టణ ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి తిరుపతయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.శ్రీనివాసులు, కోశాధికారి గుణగంటి స్వామి, వనపర్తి పట్టణ మరియు మండలాల, గ్రామాల కుమ్మరి శాలివాన సంఘం, పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మొల్లమాంబ తొలి తెలుగు కవయిత్రిగా చరిత్రలో నిలిచారు



**తొలి సమయం, వనపర్తి మార్చ్ 13**
అభ్యుదయ భావాలు పుణికిపుచ్చుకున్న మాతృమూర్తి మొల్లమాంబ సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రివర్యులు తెలుగు తొలి రచయిత్రి మొల్లమాంబ జయంతి సందర్భంగా గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలిచిన రామాయణ కావ్యాన్ని తెలుగులో రచించిన తొలి కవియిత్రి కుమ్మర.ఆతుకూరి.మొల్లమాంభ గారు అని కొనియాడారు.అకుంఠిత దీక్షతో,మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మహిళాలోకానికి స్ఫూర్తిని నింపుతూ తెలుగులో రామాయణం రచించి ఆదర్శంగా నిలిచారు అని గౌరవ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కుమ్మర జాతికి వెన్నెతెచిన వీరవనిత ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.నివాళులు అర్పించిన వారిలో వాకిటి.శ్రీధర్,పలుస.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, సూర్యవంశం.గిరి, చిట్యాల.రాము, సత్యం, రామస్వామి, నరేందర్,ముని కుమార్, శివ,డేగ.మహేశ్వర్ రెడ్డి,జోహెబ్ హుస్సేన్,నాగన్న యాదవ్, శేఖర్,దొడ్ల. రాములు, మహమూద్, గోపాల్ నాయక్,గోవిందు నాయక్,హనుమంతు నాయక్,రమేష్, కర్నాకర్,తోట.శ్రీను,రాము తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల్లో సాంకేతిక విద్యా విధానం పెంపొందించాలి

## పాతపల్లి సర్పంచ్ చైతన్య భారతి





**తొలి సమయం పెబ్బేరు మార్చి 13**
పెబ్బేరు మండలం పాత పల్లి గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలోప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్యఆధ్వర్యంలో స్వయం పరిపాలనదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చైతన్యభారతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుని వర్షపునీరుకురుస్తుందని తాత్కాలికమరమ్మత్తులు చేపట్టాలని, నూతన భవన నిర్మాణం చేయడానికి కృషి చేయాలని అధ్యాపక బృందం సర్పంచ్ విన్నవించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలనెలకొన్నసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు విద్య పై పట్టు సాధించాలని, సాంకేతిక విద్యా విధానాలు అలవర్చుకోవాలని, పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిర్వహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులకు విద్యను బోధించారు. హెచ్‌ఎంగా ఉమారాణి, మాథ్స్ టీచర్ గా జాహ్నవి, వంశీ నాయుడు, ఇంగ్లీష్ టీచర్ గా ఉమారాణి, మహేష్, ఈ వీ ఎస్ టీచర్గా సమంత, పిటి టీచర్గా ఆంజనేయులు, అటెండర్ గా భాను ప్రకాష్‌తో పాటు మరో పదిమంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు కృష్ణవేణి, జానకి, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఎక్జామ్ కిట్స్ పంపిణీ




**తొలిసమయం, కొత్తగూడెం, మార్చ్ 13 :**
విద్యార్థులు పరీక్షలకు భయపడకుండా కష్టపడి చదివి పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి, పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సామాజికవేత్త బానోత్ శ్రీను సూచించారు. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపాడు తండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు) లో 10వ తరగతి చదువుకుంటున్న 49 మంది విద్యార్థులకు చేతన ఫౌండేషన్ సహకారంతో బానోత్ శ్రీను ఆధ్వర్యంలో పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు లాకావత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఇతరులు పాల్గొన్నారు. విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహకరించిన చేతన ఫౌండేషన్, దాతలకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## జగ్గు తండా (బయ్యారం )నుండి పెత్తాళ్ళగడ్డ రోడ్ నాణ్యత పై ఆధికారులు నిగ్గు తేల్చాలి

**- ఈ రోడ్ కాంట్రాక్టర్ పై గతంలోను ఆరోపణలు,ఏజన్సీ గంగారం కొత్తగూడెం లోను ఇదే తీరు చేపట్టిన రోడ్లపై ప్రజలు తిరుగుబాటు ధర్నాలు చేసి సందర్భాలు ఉన్నాకానీ అధికారుల ఉదాసీనత పై పలు ఆరోపణలు...**





**తొలి సమయం ప్రధాన ప్రతినిధి మహబూబాబాద్ మార్చి 13:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం( మండలం) గ్రామపంచాయతీ పరిధి జగ్గు తండా నుండి కేజీబీవీ హాస్టల్, కాకతీయ కాలనీ గుండా హైవే దాటుతూ పెత్తాళ్ళగడ్డ వరకు తారు రోడ్ నిర్మాణం లో అతి దారుణమైన నాణ్యత లోపం ఉన్నట్లు, బయ్యారంలోని ప్రజలు. సామాజిక కర్తలు పలు ఆరోపణలు చేస్తున్నారు. రోడ్డును నిర్లక్ష్యంగా కాసుల కక్కుర్తి తో నిర్మాణం చేసి తూతూ మంత్రంగా చేతులు దులుపుకున్నాడని, విమర్శలు వినడుతున్నాయి. రోడ్డును నిర్మాణంకు సంబంధించి రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారం ఎంత మందం పోయాలి అనే సోయి లేకుండా కంకర ఇసుక డాంబర్ నుకలిపి అలుకు చల్లారని పిడికెడు మందం లేకుండా పోసారన్నారు. రోడ్డు పొడుగుతా పెచ్చులు ఊడిపోతున్నాయి, రోడ్ మందం పోయక పోవడం వలన రోడ్డుకు ఇరువైపులా అంచుల్లో మరియు డాంబర్ పోసిన రోడ్ పై కూడా మొక్కలు మొలిచాయని, అయితే సేఫ్టీ క్వాలిటీ అధికారల దృష్టికి రాకుండా ఆ మొక్కలపై మొలిచిన గడ్డి పై గడ్డి మందును స్ప్రే చేశారని ఆరోపిస్తున్నారు.. ముఖ్యంగా హైవేకు కనెక్ట్ అవుతున్న దగ్గరచేపట్టిన రోడ్ నిర్మాణం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కాసుల కక్కుర్తికి, అవినీతికి పరాకాష్ట నిలిచింది. ప్రజల వివరాల ప్రకారం, ఈ బయ్యారం గంగారం, కొత్తగూడెం, ఏజెన్సీలో ఇదే కాంట్రాక్టర్ అనేక రోడ్లు కూడా పోసారని వాటి పని తీరు ఇలాగే ఉన్నదని అన్నారు, ఆ మండలాల్లో ఈ కాంట్రాక్టర్ పై ప్రజలు ధర్నాలు నిరసనలు చేసారన్నారు, అధికారులు మాత్రం చర్యలు తీసుకోలేదని అన్నారు,

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ జెడ్పిసిటిసి గౌని ఐలయ్య:**
చాలాకాలం ఈ రోడ్డుపైన కంకర ఉండేదని, అంతిమ సంస్కారం కోసం స్మశానానికి చనిపోయిన వారిని, కంకర రోడ్ పై మోయడం చాలా కాలంగా ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఆ తర్వాత ఆగమేఘాలపై ఈ రోడ్డును పూర్తి చేశారు రానున్న వర్షాకాలంలో దాదాపు రోడ్ కొట్టుకో పోయి పూర్తి స్థాయిలో శిధిలమవుతుందని ఆరోపించారు. కాబట్టి. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. సిపిఎం ( ఎంఎల్ )న్యూడెమోక్రసీ నాయకులు నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... అధికారులు చర్యలు తీసుకోవాలని లేకుంటే ధర్నాలు చేస్తాం అని హెచ్చరించారుబయ్యారం లోని వివిధ రాజకీయపార్టీల నాయకులు, కార్యకర్తలను వివరణ కోరగా ఎవ్వరు కూడా ముందుకు రాక పోవడం ద్వారా అన్ని వ్యవస్థలను కాంట్రాక్టర్ ఇంప్లుయెన్సీ చేసారనే, ఆరోపణలు ఉండడం గమనార్హం,కనుకు అధికారులు ప్రత్యేక చొరువతీసుకొని ఎంక్వయిరీ చేయాలని గ్రామ ప్రజలు కోరుకొంటున్నారు